విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 10 ఆగస్టు 2024 8 పేజీలు

దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : రైతుల సంక్షేమమే తమ సంక్షేమమని పదేపదే వాగ్దానాలు గుమ్మరించే మోదీ ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తుందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్ సంస్థలను బహిష్కరించాలని కోరుతూ కిసాన్ మోర్చా, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కోర్టు సెంటర్‌లో నిరసన తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన కె.వీరారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలకు విశిష్టమైన సేవలు అందిస్తూ లక్షల కోట్ల రూపాయలను ఆర్జిస్తున్న బిఎస్ఎన్ఎల్, రైల్వేలు, ఎల్ఐసి, హిందుస్థాన్ పెట్రోల్ కంపెనీ లిమిటెడ్, పౌర విమనయాన శాఖ, హిందుస్థాన్ పెట్రోలియం ఉత్పత్తుల శాఖ తదితర సంస్థలను నష్టాల బాట చూపుతూ కారు చౌకగా అంబానీ, ఆధానీలకు కట్టబెడుతూ మోదీ ప్రభుత్వం జాతి సంపదను దుర్వినియోగం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. వ్యవసాయం కోసం సామాన్య రైతు బ్యాంకులో రుణం తీసుకుంటే ప్రతికూల పరిస్థితుల్లో అవి కట్టలేకపోతే నానా హంగామా సృష్టించి భయభ్రాంతులకు గురిచేసే బ్యాంకు అధికారులు మరోవైపు లక్షల కోట్ల రూపాయలు రుణాలు తీసుకొని దేశ సరిహద్దులు దాటి పారిపోతున్న కూడా ప్రేక్షక పాత్ర వహిస్తున్న మోడీ ప్రభుత్వం తీరును దుయ్యబట్టారు. దేశంలో 29,53, 93,001 చిరు వ్యాపారులు ఉండగా వీరంతా కలిసి కేవలం రూ 13,44,984 కోట్ల రుణం తీసుకోగా అదే 16,892 మంది పారిశ్రామిక వేత్తల ఖాతాలకు రూ 46,55, 618 కోట్లను మిగతా 2 లో ...

గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-ఒంగోలు : గిరిజనుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ, సచివాలయాల శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పునరుద్ఘాటించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఒంగోలులోని గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అంబేద్కర్, ఇతర గిరిజనస్వాతంత్ర్య పోరాట వీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. మంత్రి మాట్లాడుతూ పొన్నలూరు, కనిగిరిలో గతంలో తమ ప్రభుత్వం మంజూరు చేసిన గురు కులాలలోని పెండింగ్ పనులను కూడా తమ ప్రభుత్వమే పూర్తి చేసి విద్యార్థులకు త్వరలో అందుబాటులోకి తెస్తుందన్నారు. గిరిజనులలో అక్షరాస్యత పెంచేలా ప్రత్యేక దృష్టి పెడతామని మంత్రి చెప్పారు. ఎస్.సి., ఎస్.టి.లకు గతంలో తమ ప్రభుత్వం మిగతా 2 లో ...

ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర -బాపట్ల : ఆదివాసీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ప్రపంచ ఆదివాసీల దినోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ఘనంగా జరిగింది. తొలుత బాపట్ల పట్టణంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, శాసనమండలి చీఫ్ విప్ కలిసి జ్యోతి వెలిగించారు. ఏకలవ్యుడు చెంచులక్ష్మి అంబేద్కర్ సేవాలాల్ మహారాజ్ వెన్నెల గంటి రాఘవయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం ఉద్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. దేశంలో 10 కోట్ల మంది ఎస్టీలు ఉంటే, రాష్ట్రంలో 30 లక్షల మంది, బాపట్ల జిల్లాలో వారి సంఖ్య 75 వేల మంది ఉంటారన్నారు. ఆదివాసీలు, నాగరికతను అందిపుచ్చుకున్న వారికి అవినాభావ సంబంధం ఉందన్నారు. ఆదివాసీల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయ కమన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జయప్రదంగా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. ఆదివాసీలలో సికిల్ సెల్ ఎనిమియా నిర్మూలించడానికి 40 సంవత్సరాల లోపు వారికి కేంద్ర ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తుం దన్నారు. అంతరించిపోతున్న ఆయా జాతుల ప్రజలను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా వైద్య పరీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలోనూ ఈ కార్యక్రమాన్ని పూర్తిచేస్తామన్నారు. 2040 సంవత్సరం నాటికి సికిల్ సెల్ ఎనిమియా రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆధార్ కేంద్రాల ద్వారా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆధార్ కార్డులు లేని ఎస్టీలందరికీ తక్షణమే కార్డులు అందజేస్తామన్నారు. జనన ధ్రువీకరణ పత్రం జారీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాలలో సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. ఇంటి నివేసిన స్థలాల పంపిణీ ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలు వరకు చేస్తామన్నారు.పదో తరగతిలో ఎస్టీల ఉత్తీర్ణత శాతం పెంచేలా చూస్తామన్నారు. ఎస్టీలు సమస్యలన్నిటిని గుర్తించి ఏడాదిలోగా పరిష్కరించ డానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధికి దూరంగా ఉన్న ఎస్టీలకు అభివృద్ధి సంక్షేమ, ఫలాలు అందించాల్సిన అవసరం ఉందని ఏపీ శాసనమండలి చీఫ్ విప్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతి ఒక్కరికి సమానంగా హక్కులు కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు.జనాభా పెరుగుదలకు తగినట్టుగా వసతుల కల్పన లేకపోవడం బాధాకరమన్నారు. బాపట్ల జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న యానాది సామాజిక వర్గం అభివృద్ధికి అధికారులు కృషి చేయాలన్నారు. వలసదారులుగా ఉన్న కులాలను ఆదరించడానికి గతంలో ఆయన చేసిన కృషిని వర్ణించారు.

సీవీఆర్ ఫంక్షన్ హాలును ప్రారంభించిన మంత్రి స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు కొండేపి రోడ్డులో నిర్మించిన సివిఆర్ ఫంక్షన్ హాలు శుక్రవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం కోటయ్య, దామచర్ల పూర్ణచంద్రరావు హాజరయ్యారు. మంత్రి స్వామి మాట్లాడుతూ టంగుటూరులో అన్ని వసతులతో ఒకేసారి రెండు కార్యక్రమాలను జరుపుకునే విధంగా సివిఆర్ ఫంక్షన్ హాల్ నిర్మించారన్నారు. సివిఆర్ ఫంక్షన్ హాల్ యజమాని కీర్తినేని సత్యనారాయణ కు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ ప్రముఖ పారిశ్రామికవేత్త టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు బెజవాడ వెంకటేశ్వర్లు కస్తుర్తి భాస్కర్ ధర్నాసి బ్రహ్మానందం పాల్గొన్నారు.

మూడు వాహనాలు ఢీ - పలువురికి గాయాలు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని దూపాడు బస్టాండ్ వద్ద మూడు వాహనాలు ఢీకొని పలువురికి గాయాలు అయ్యాయి. ఈ ఘటన శుక్రవారం 544డి జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బొలెరో కూరగాయల వాహనం కుంట వైపు నుండి గుంటూరు వైపు వెళ్తుంది. అదే సమయంలో కారు, పాల వాహనం కుంట వైపు వెళ్తున్నాయి. పాల వాహనంను కారు దాటే క్రమంలో ఎదురుగా వెళ్తున్న కూరగాయల వాహనాన్ని ఢీకొట్టింది. మూడు వాహనాలు ఒకదానితో ఒకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో కూరగాయ వాహనంలో వున్న విశ్వనాథ్‌కు తలకు తీవ్ర గాయం, సాయికి చెయ్యి విరిగింది. గుంటూరు నుండి కర్నూలు వెళ్తున్న కారులో వున్న, విజయ్ కుమార్ రెడ్డి కాలు విరగగా ఆయనతో పాటు వున్న అతని బంధువులకు స్వల్ప గాయాలు అయ్యాయి.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ నందు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగినేని తిరుపతయ్య అధ్యక్షతన కెరీర్ గైడెన్స్‌లో భాగంగా అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సి.ఎస్.పురం మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.ప్రేమ్ కుమార్ పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, ఐపీసీ సెక్షన్స్, వివిధ రకాల చట్టాలు, మత్తు పదార్థాలకు బానిస అవ్వడం, సెల్ఫోన్లకు అడిక్ట్ అవడం, రాష్ డ్రైవింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్

(మొదటిపేజీ తరువాయి)

ఋణాలుగా మంజూరు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ భద్రత కోసం సామాన్య ప్రజలు రాత్రింబగళ్లు కష్టపడి బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకున్న డబ్బులను లూటీ చేసే పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే అధికారం వీళ్లకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో రూ.14.56 లక్షల కోట్ల రుణాలను వివిధ పారిశ్రామికవేత్తలకు రైట్ ఆఫ్ చేసిందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి విమర్శించారు. నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక మరోవైపు పంట కోసం తెచ్చినప్పుడు తీర్చలేక అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి తో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్ కె ఖాసీం, నియోజకవర్గ ఏపీ రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంక టేశ్వర్లు, పివి కొండయ్య, ఏఐటియూసీ నాయకులు వై వెంకటరెడ్డి, ఎల్లయ్య, సిపిఐ నాయకులు జి.కాశయ్య, కెవిపిఎస్ నాయకులు జువ్వాజి రాజు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు గుమ్మ బాల నాగయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి డికె ఎం.రఫీతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : 2047వ సంవత్సరానికి అన్ని రంగాల్లోనూ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఈ అభివృద్ధిలో మహిళలు కూడా భాగస్వాములు కావటం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. ఈ దిశగా బ్యాంకు రుణాలు ఇచ్చి స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖలు, బ్యాంకుల అధికారులతో కలెక్టర్ శుక్రవారం ప్రకాశం భవనములో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో 9500 మంది ఎస్.హెచ్.జీ. మహిళలతో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.133 కోట్ల పెట్టుబడితో వ్యాపారం ప్రారంభించేలా చేయాలన్నది లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ప్రతి మహిళ లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ దిశగా వారికి లక్ష్యం మేరకు రుణాలు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. పేదరికం లేని ప్రకాశం జిల్లా ఆవిష్కృతం కావటానికి బ్యాంకర్లు కూడా తమ వంతు పాత్ర పోషించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. శాఖాపరమైన, ఆర్థికపరమైన సమస్యలు ఏమైనా ఉంటే డీ.ఆర్.డి.ఏ. , మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు, ఎల్.డీ.ఎం.లతో సమన్వయం చేసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్, ఎల్.డి. ఎం.రమేష్, నాబార్డ్ డి.డి.ఎం.రవికుమార్, ఏ.పీ.ఎం. ఐ.పి.పి.డి. పి.వి రమణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్, జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి బేబీ రాణి, పి.డి.సి.సి.బ్యాంకు చీఫ్ మేనేజర్ జి.శ్రీనివాస్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, కంట్రోలర్లు, ఇతర అధికారులు, డిఆర్డిఏ లోని డి.పి.ఎం.లు, ఏ.పి.ఎం.లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహంపై దాడి సిగ్గు మాలిన చర్య

మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర- సింగరాయకొండ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని అలాంటా మేధావి విగ్రహంపై జరిగిన దాడి సిగ్గు మాలిన చర్య అని తెలుగుదేశం పార్టీ అల్లరి మూకలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కొండపి నియోజకవర్గం సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ తెలిపారు. శుక్రవారం సింగరాయకొండలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి నివాళు లర్పించారు. అనంతరం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలోని స్వరాజ్ మైదానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయడం తెలుగుదేశం పార్టీ నేతలు జీర్ణించుకోలేక దళితుల పట్ల ఈ ప్రభుత్వం ఎప్పుడు చిన్న చూపు చూసిందని దానికి ఉదాహరణగానే విగ్రహం పై దాడి చేసి జగన్మోహన్ రెడ్డి పేరు శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్యని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క దళితుడు ఈ చర్యను ఖండిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ పార్టీ చేసే అల్లరి మొక్కలు చేసే పనులపై తీవ్రమైన చట్టపరమైనచర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి డాక్టర్ సెల్ అధ్యక్షుడు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయ మహాశిల్పంపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని ఆ బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మసనం వెంకట్రావు చిమట తాతయ్య సుల్తాన్ కరీమ్ అబిద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : చిన్నతనం నుండే చదువు మీద ప్రేమతో ఎన్నో కష్టాలు పడి జీవితంలో ఉన్నత స్థానానికి వచ్చిన స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం చాలా మందికి స్ఫూర్తిదాయకమని ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రకాశం పంతులు జన్మస్థలం అయిన వినోదరాయునిపాలెం గ్రామాన్ని సందర్శించాలన్న సంకల్పంతో మొదటిగా శుక్రవారం మండలంలోని వినోదరాయునిపాలెం గ్రామానికి విచ్చేసి టంగుటూరి ప్రకాశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్రకాశం విగ్రహంకు పూలమాలతో నివాళులు అర్పించిన అనంతరం వీసీ డివిఆర్ మూర్తి మాట్లాడుతూ మహనీయుల త్యాగాలతో వచ్చిన స్వాతంత్ర్యం వలన ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛలో వారి కృషి ఎంతో ఉందన్నారు. ప్రస్తుత ఆధునిక కాలంలో విద్యార్థుల చదువులో కూడా ప్రమాణాలు మారుతున్నందున విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా శిక్షణ అందించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మహనీయుల మంచి చరిత్రతో స్ఫూర్తి పొంది జీవితంలో ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి వెళ్ళాలని కోరారు. వీసీ మూర్తికి గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఘట్టమనేని అశోక్, విజయభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఉన్నం చంద్రారావు, భైరపునేని సూర్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఎస్ఎంసీ ఛైర్మన్ చిట్టిబాబు, సిబ్బంది ఉన్నారు.

గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేసిన పథకాలను మరింత ప్రయోజనం కల్పిస్తూ పునరుద్ధరిస్తామన్నారు. హాస్టళ్లను గురుకులాలుగా మార్చిన చోట తలెత్తుతున్న పరిపాలనాపరమైన సమస్యలను గిరిజన శాఖ మంత్రితో మాట్లాడి పరిష్కారమయ్యేలా చూస్తామని మంత్రి ప్రకటించారు. ఐటిడిఏ రీజినల్ ఆఫీసును జిల్లాలో ఏర్పాటు చేసేలా కూడా మాట్లాడుతానన్నారు. అన్ని ఎస్.సి., ఎస్.టి. హాస్టళ్లలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. శ్రీశైలం వెళ్లే మార్గాన్ని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరిస్తామని చెప్పారు. అర్హులైన గిరిజనులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టాలు మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో గిరిజన మ్యూజియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికి సంబంధించిన అంచనాలను అధికారులు ఇప్పటికే రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఒంగోలులోని గిరిజన భవనానికి ఫర్నిచర్, ఏ.సి.లు, టాయిలెట్లు పూర్తి స్థాయిలోకి అందుబాటులోనికి తీసుకువస్తామన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు చెప్పారు. అన్ని కులాలు సాధికారత సాధించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని మంత్రి వివరించారు. యర్రగొండ పాలెం, దోర్నాల, పుల్లలచెరువు మండలాలలోని అర్హులైన 383 మంది చెంచులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టాలను కూడా వారు ప్రదానం చేశారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులకు డిక్షనరీలు అందించారు. కాగా గిరిజన భవనానికి నాలుగు కూలింగ్ వాటర్ బబుల్స్ను గిరిజన నాయకులు పి.హెచ్. ప్రసాద్ బహూకరించారు. విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్.సి.కార్పొరేషన్ ఈ.డి .అర్జున్ నాయక్, డాక్టర్. బాలాజీ నాయక్, ఎస్.సి., ఎస్.టి., జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పి.లక్ష్మయ్య, గిరిజన సంఘాల నాయకులు పేరం సత్యనారాయణ, మాల్యాద్రి, సైదా నాయక్, మోగన్న, స్థానిక కార్పొరేటర్ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు. తొలుత ప్రకాశం భవనం నుండి గిరిజన భవనం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రకాశం భవనంలో ఈ ర్యాలీని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డితో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని నారాయణ రెడ్డి చెప్పారు.

వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసేలా కార్పొరేట్‌లకు ప్రోత్సాహం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : కేంద్రప్రభుత్వం దేశంలోని అన్ని రంగాల్లోకి ఆహ్వానిస్తున్న కార్పోరేట్ కంపెనీలను తరిమికొట్టాలని కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ కె మాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన నాగులుప్పలపాడు బస్టాండ్ సెంటరులో 1942క్విట్ ఇండియా స్ఫూర్తితో రైతుసంఘాలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో క్విట్ కార్పోరేట్ నినాదం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాబు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సాధించుకున్న హక్కులను నీరుగార్చే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవలంభిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఆహ్వానం పలుకుతూ వారికి 14లక్షల ఏబై వేల కోట్లు రాయితీలు కల్పించిందన్నారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు జె జయంతిబాబు, కౌలురైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి టి శ్రీకాంత్, సిఐటియు మండల కార్యదర్శి జి బసవపున్నయ్య, చుండూరి శ్రీరామమూర్తి, ఎన్ రామారావు, స్వర్ణ కిట్టమ్మ, దాసరి ఆంజనేయులు, పాలపర్తి యోనా, వివిధ గ్రామాల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని కాపాడండి

విశాలాంధ్ర-కంభం : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో తురుమెళ్ళ గ్రామంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గ కార్యవర్గ సహాయ కార్యదర్శి ఊరుమార్పు జోసఫ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఆత్మహత్యలు లేకుండా చేస్తామని. అధికారంలోకి వచ్చాక మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కంభం మండల కార్యదర్శి ఏలం శ్రీనివాసులు, రైతు సంఘం కార్యదర్శి జక్క అంకయ్య, రాదం యోగయ్య, వేల్పుల అంకయ్య పాల్గొన్నారు.

పాఠశాలల చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక పూర్తి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా మండల విద్య శాఖ అధికారి సామియేల్ జాన్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 61 పాఠశాలలు ఉండగా వీటిలో 55 పాఠశాలలకు చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకున్నారని మండలంలోని 6 పాఠశాలలో అయిన ఎంపీపీఎస్ సింగుపల్లి, ఎంపీపీఎస్ మర్రివేముల మైన్, ఎంపీప్స్ మర్రివేముల ఎస్సీ, ఎంపిపిస్ కుందంపల్లి, ఎంపిపిఎస్ వెంకటరెడ్డి పల్లె, ఎంపీయూపీఎస్ ఎండ్రపల్లి కోరం కాక పోవటం ఎన్నికలు వాయిదా వలన పడినాయని తెలిపారు. వాయిదా పడిన పాఠశాలలకు నోటిఫికేషన్ జారీ అయిన జరుపుతామన్నారు.

జడ్పీ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్‌గా కృష్ణయ్య

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్‌గా కొలుకులూరి కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ షేక్ మాబునిబి, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాఠశాలలో విద్యాకమిటీ ఎన్నిక జరిగింది, విద్యార్థుల తల్లిదండ్రులు కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులతో ప్రమాణం చేయించారు. కమిటీ సభ్యుల బాధ్యతలను వివరించారు. చైర్మన్ కృష్ణయ్య మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా మహేశ్వరరావు, ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల, ప్రసాద్, ఎంపిటిసి మెడికొండ రాధాకృష్ణ టిడిపి నాయకులు మెడికొండ లక్ష్మీనారాయణ, మెడికొండ, అనిల్ కుమార్, ఉప్పల, హనుమంతరావు, కొలు కులూరి. కుమార్, గ్రామ సర్పంచ్ బడిపాటి. ఓబులేష్, మాజీ సర్పంచ్ వేముల. కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి కాయకోకుల. ఇదెమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులుు పాల్గొన్నారు.

ఇన్వర్టర్ బహూకరణ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం స్టడీ సమయాలలో విద్యుత్తు కోతల వలన బాల బాలికలు పడుతున్న అవస్థలను చూసిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఇందిరా సుహాసిని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు (రైల్వే కాంట్రాక్టర్,బెంగళూరు) గంటా శ్రీనివాసరెడ్డిని సహాయం కోరగా పాఠశాలను సందర్శించి 36వేల రూపాయల సొంత నిధులు వెచ్చించి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి ఇన్వర్టర్ ఉచితంగా బహుకరించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తానని శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఇన్వర్టర్ బహూకరించిన గంటా శ్రీనివాసరెడ్డికి ఇంచార్జి ప్రిన్సిపల్ ఇందిరా సుహాసిని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, కత్తి తిరుపాలు, గాయం కృష్ణారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య,కత్తి కిషోర్, సుమిత్ర తిరుపతిరెడ్డి, రాజా రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల బాలికలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 5గురు బాలికలు పి.శివ లక్ష్మీ, ఎస్.ధావన్య, ఎం.స్వాతి, కె.కౌశల్య, డి.స్వాతిలు అథ్లెటిక్స్ పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి, ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి సెంట్రల్ జోన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపిక ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి. నారాయణరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్.రామానాయక్ తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమం ఆర్.డి.టి సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ నెల (ఆగస్టు) 7వ తేదీన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాల క్రీడామైదానంలో నిర్వహించిన అథ్లెటిక్స్ ఈవెంట్స్ అండర్-16 బాలికల క్యాటగిరి 100 మీ. పరుగు పందెంలో ఎం.స్వాతి, కె.కౌశల్య-ప్రథమ, ద్వితీయ స్థానం (గోల్డ్, సిల్వర్ మెడల్స్), 200మీ. పరుగు పందెంలో పి.శివ లక్ష్మి - (ప్రథమ స్థానం (స్వర్ణ పతకం), లాంగ్ జంప్‌లో డి.స్వాతి - ద్వితీయ స్థానం (రజిత పతకం), అండర్-14 బాలికల క్యాటగిరి షాట్ పుట్‌లో ఎస్ ధావన్య ద్వితీయ స్థానం (రజిత పతకం) కైవసం చేసుకుని ఆర్డిటి వారి పర్యవేక్షణలో సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. దోర్నాల రీజనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభను కనపరిచి సెంట్రల్ జోన్ స్థాయి పోటీలకు ఎంపికైన బాలికలకు మరియు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ పి.రామా నాయక్‌ను, హెచ్ రామా నాయక్‌లను పాఠశాల ప్రధానో పాధ్యాయులు యస్.వి. నారాయణరెడ్డి, స్టాఫ్ సెక్రటరీ నాగమూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు విజయ మాణిక్యం, అనసూయ దేవి, కిరణ్ కుమార్, పోలయ్య, మీటే నాయక్, చంద్రమౌళి, ఆవులయ్య, యోగా మాస్టర్స్ మహేష్ రెడ్డి, ప్రేమ్చంద్, గోపిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

నాణ్యమైన విద్యను అందించాలి

విశాలాంధ్ర-పామూరు : క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని టిడిపి మండల నాయకులు యారవ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు డిజిటల్ మరియు కంప్యూటర్ తరగతి గదిని మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా విద్యాబోధన చేయిస్తున్న సరస్వతి శిశుమందిర్ యాజమాన్యాన్ని అభి నందించారు. చిన్నారులకు ఆట,పాటలు తో పాటు విలువలతో కూడిన విద్యను బోధించి పాఠశాల పేరు ప్రతిష్టలు పొందాలని సూచించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం శ్రీనివాసులును శాలవతో సత్కరించి జ్ఞాపి కను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజ మాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తిపంటపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని జమ్మి దోర్నాల గ్రామంలో పత్తి పంటపై వ్యవసాయ అధికారి డి జవహర్లాల్ నాయక్ శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ పత్తిలో సమగ్ర సస్య రక్షణలో భాగంగా గులాబీ రంగు పురుగు రాకుండా ముందుగా లింగాకర్షక బుట్టలు ఎకరానికి 10 చొప్పున ఏర్పాటు చేయాలనీ, వేపానూనె గింజల కషాయం, వేప నూనె పంటపై పిచికారీ చేయాలనీ తెలిపారు. అలాగే రైతులు సాగు చేసిన ప్రతి పైరు ఈ పంట ను చేసుకోవాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు డి. హరిజన నాయక్ పాల్గొన్నారు.

అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను సన్మానించిన బీజేపీ నేతలు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పోలీస్ స్టేషన్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వైవి సోమయ్య గుంటూరు లాల పేట ట్రాన్సర్ వెళుతున్న ఆయనకు గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. సోమయ్య గిద్దలూరు అర్బన్ సీఐ గా సమర్ధవంతంగా విధులు నిర్వహించి,ప్రజల తో ఫ్రెండ్లీ పోలీస్ కు కొత్త భాష్యం చెప్పారు, అంతే కాకుండా శాంతి భద్రతలకు ప్రజలకు భరోసా కల్పించారు అని పట్టణ అధ్యక్షులు అభినందించడం జరిగింది, ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, జిల్లా స్ సి ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,జిల్లా కార్య వర్గ సభ్యులు ము ప్పు రీ శ్రీనివాసులు,పట్టణ ఉపాధ్యక్షులు ఎంవి రమణ,పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,రూరల్ మండల అధ్యక్షులు కె తిరు పాల్ రెడ్డి, రా చర్ల మండలం అధ్యక్షులు మీనగ రాజా గోపాల్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,బీజేపీ నాయకులు రమేష్ పాల్గొనడం జరిగింది.

శ్రీకాశీ విశ్వేశ్వరస్వామివారి దేవస్థానం - చెర్వుకొమ్ముపాలెం

టెండరు ప్రకటన

బాపట్ల జిల్లా అద్దంకి మండలం చెర్వుకొమ్ముపాలెం గ్రామములో వేంచేసియున్న **శ్రీకాశీ విశ్వేశ్వరస్వామివారి దేవస్థానం** యొక్క ఈక్రింది పనులకు గాను 5వతరగతి రిజిష్టర్ సివిల్ కాంట్రాక్టుల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనికిగాను **ది.10-8-2024 ఉదయం 10 గంటల నుండి 22-8-2024వ తేదీ సాయంత్రం 5-00గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడును. టెండరు షెడ్యూలు ది.22-8-2024 ఉదయం 10గంటల నుండి 23-8-2024 సాయంత్రం 5-00గంటల వరకు ఇవ్వబడును. టెండరు దరఖాస్తుతో** పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్టుగాగాని నగదు చెల్లించి రశీదు జతపరచవలెను. సీల్డు కవర్లు **తేది.24-8-2024 ఉదయం 10-00గంటల వరకు స్వీకరించబడి అదే రోజు** సాయంత్రం **4-00గంటలకు** దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం నందు కార్యనిర్వహణాధికారిచే తెరవబడును.

వ. నెం.	పనిపేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూల్ ఖరీదు	పనిపూర్తి చేయుకాలం
1.	దేవస్థానము ఆవరణలో సి.సి.ఫ్లోరింగ్	7,50,000/-	7,500/-	1,000/-	1 నెల

ఏకారణం చేతనైనను కారణం తెలపకుండా టెండర్లు తిరస్కరించు అధికారం కార్యనిర్వహణాధికారికి కలదు.

సం/- కార్యనిర్వహణాధికారి

'బాలినేని'ని కలిసిన 'దద్దాల'

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం హైదరాబాద్ నగరంలోని మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి నివాసానికి చేరుకొని వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం వారితో కనిగిరి నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితులు గురించి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ కు బాలినేని సూచించారు.ఈ కార్యక్రమంలో గొబ్బిళ్ళ శ్రీను,దాసరి మురళి, రాజశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

పంటకు 'ఈ-నమోదు' తప్పనిసరి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలంలోని రైతులు వేసిన ప్రతి పంటకు ఈ క్రాప్ తప్పనిసరి అని మండలం వ్యసాయదికారి బాలకృష్ణ నాయక్ అన్నారు. శుక్రవారం బొట్లపాలెం, పోతకమూరు, తూర్పు వీరయపాలెం రైతు సేవ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి వి బాలకృష్ణ నాయక్ సందర్శించి ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగినది. అలాగే ఈ పంట యొక్క ప్రాధాన్యతను గురించి రైతులకు తెలియజేయడం జరిగినది. ప్రతి రైతు తాము వేసినటువంటి పంటలను ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలియజేయడం జరిగినది. ఎవరైతే రైతులు కౌలు భూములు సాగు చేస్తున్నారో వాళ్ళందరూ తప్పనిసరిగా పంట సాగుదారు హక్కు పత్రమును (కౌలు కార్డు) పొంది ఈ పంట నమోదును చేయించు కోవలెను. భూ యజమానులు కౌలు రైతులకు పంట సాగు దారు హక్కు పత్రమునకు సహకరించి సరైన పత్రాలు కౌలు రైతులకు అందజేయవలెను అని భూ యజమానులను కోరడమైనది. ఈ సందర్భంలో షేక్ మాసుం బాజీ, మనోహర్,దేవ శంకరమ్మ, రైతులు పాల్గొన్నారు.

బైరెడ్డి, దారపనేని పూజలు

విశాలాంధ్ర-పామూరు : అమరావతిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరలింగేశ్వర స్వామి, బాల చాముండేశ్వరి దేవిని శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు దర్శించుకున్నారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండి రైతులు కుటుం బాలలో ఆనందాలు వెల్లి విరియాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డిలకు దేవస్థాన కార్య నిర్వహణ అధికారి గోపి స్వామివారి పట్టు వస్త్రం, స్వామివారి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాలు అందజేశారు.

కార్పొరేటర్ల బారి నుంచి వ్యవసాయాన్ని రక్షించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్‌లను బహిష్కరించి, కార్పొరేట్ల చేతులు నుంచి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వ ర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ముందు శు క్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రధానిగా కేంద్రంలో బి.జె.పి. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గౌతమ్ ఆదాని, అంబాని సోదరులు, వేదాంత అనిల్ అగర్వాల్ మున్నగు కార్పొరేట్లకు వివిధ రూపాలలో వారికి లబ్ధిచేకూర్చే విధానాలు అమలు చేయబడుతున్నా యన్నారు. సామాన్య ప్రజల పైన పన్నుల భారాన్ని పెంచివేస్తూ, కార్పొరేట్లల పైన సంపద పన్ను రద్దు చేయటమేకాక, కార్పొరేట్ ట్యాక్స్ 30శాతం నుండి 20శాతం తగ్గించడం వల్ల కేంద్రానికి ఏటా సుమారు రూ.1.45 లక్షల కోట్ల ఆదాయం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీఎచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య, రైతు సంఘం నాయకులు మొగిలి వెంకటేశ్వర్లు, బి.లక్ష్మయ్య, జి.వెంకటేశ్వర్లు, యోగయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఆకాశవాణి కేంద్రం వార్షికోత్సవం

విశాలాంధ్ర-మార్కాపురం : ఆకాశవాణి రేడియో కేంద్రం 31వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఆకాశవాణి కేంద్రంలో ఘనంగా జరిగాయి. రేడియో స్టేషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రశాంత్ కిరణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ ఆకాశవాణి కేంద్రం అభివృద్ధిలో క్యాజువల్ ఉద్యోగుల సేవలు మరువలేనివని ప్రశం సించారు. గత 31 సంవత్సరాలుగా నిర్విరామంగా ఆకాశవాణి కేంద్రం ఈ ప్రాంత శ్రోతలకు మంచి సంగీతాన్ని, సాహిత్యాన్ని అందించడంతోపాటు రైతులు, వ్యవసాయ రంగం, పాడి పంటలతో పాటు వివిధ అంశాలపై ప్రత్యేక ప్రసారాలను ఎప్పటికప్పుడు అందిస్తూ ఆకాశవాణి రేడియో కేంద్రం ప్రత్యేకతను చాటుకుందని అన్నారు. 31వ వార్షికోత్సవ సందర్భంగా రేడియో కేంద్రంలో పనిచేస్తున్న అనౌన్సర్లు ప్రజలకు, శ్రోతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ, వార్త దినపత్రిక బ్రాంచి మేనేజర్ మూల అల్లు రెడ్డిలు ప్రసంగిస్తూ మూడు దశాబ్దాలకు పైగా ఉత్తమ ప్రసారాలను అందిస్తూ రేడియో కేంద్రం ప్రజలకు మరింత దగ్గర అయిందని అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆహుతలకు ఆకాశవాణి కేంద్రం సీనియర్ అనౌన్సర్ జి.ఎల్ నరసింహారావు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి కేంద్రం అనౌన్సర్ సింహారావు తదితరులు పాల్గొన్నారు.

మానవతా సంస్థకు రూ.10వేలు విరాళం

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ రాము తన కుమార్తె మానస ఋషి వివాహం సందర్భంగా మానవతా సంస్థకు పదివేల రూపాయలు విరాళమును శు క్రవారం అందజేసారు. కుమార్తె వివాహం సందర్భంగా ఇటువంటి ఆదర్శవంతమైన కార్యక్రమాన్ని దర్శి రాము చేపట్టడం ఎంతో అభినందనీయమని కనిగిరి మానవత సంస్థ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు అభినందించారు.

తక్కెళ్లపాడు సచివాలయం పరిశీలన

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని పి తక్కెళ్ళపాడు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం నూతన తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి పరిశీలించారు. సచివాలయం పరిధిలో పెండింగ్ సమస్యలు లేకుండా చూడాలని విఆర్ఓ శ్రీదేవిని తహసీల్దార్ ఆదిలక్ష్మి ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ నలమోతు శ్రీనివాసరావు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి టి.నరసింహారావు టిడిపి నాయకులు నేతి రాజేష్, టి.చిన్న మాధ వరావు నలమోతు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డు కాకూడదు

విశాలాంధ్ర-ఒంగోలు : దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ పేద విద్యార్థిని షేక్ నసీమ ఉన్నత చదువులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే ఒంగోలు సత్యనారాయణపురంలో నివసిస్తున్న షేక్ ఆసిన్ అహ్మద్ షాహినా దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఆయన పెయింట్ పని చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు వారి కుమార్తె నసీమ ఒంగోలు గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో 10వ తరగతిలో 567 మార్కులతో పాస్ అయింది. నసీమకు ఒంగోలు ట్రిబుల్ ఐటీ కాలేజీలో సీటు వచ్చింది. చదువులకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నది బాగా చదివి సివిల్స్‌లో ఉత్తీర్ణం చెందాలని పట్టుదలతో ఉంది. చదువుకు పేదరికం అడ్డు కాకూడదని దోస్తీ ఫౌండేషన్ ఆ అమ్మాయి ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించారు. దాతలు స్పందించి బాగా చదువుతున్న నసీమాకు ఆర్థికంగా అండగా ఉండాలని తెలిపారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఎందరో పేద విద్యార్థులకు దోస్తీ ఫౌండేషన్ ఆర్థికంగా అండగా నిలిచిందని నసీమ ఉన్నత చదువులకు దోస్తీ ఫౌండేషన్ ఆర్థికంగా అండగా నిలిచిందని మంచి మార్కులతో ట్రిబుల్ ఐటీలో సీటు సంపాదించింది అని తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎంసీ సభ్యులు మంగళగిరి నరసింహ రావు. సయ్యద్ మస్తాన్ బీ (టీచర్) నత్తల శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

అమ్మ ఫౌండేషన్‌కి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-గిద్దలూరు : ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగునికి ఇచ్చిన మాట ప్రకారం అమ్మఫౌండేషన్ శు క్రవారం ట్రై సైకిల్ పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలానికి చెందిన వెల ృపల్లి గ్రామస్తులు అమ్మఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను సోషల్ మీడియాలో చూసి వెల ృపల్లి గ్రామంలో తమకు తెలిసిన ఓ నిరుపేద కుటుంభంలోని వికలాంగుడు అయినటువంటి రామిరెడ్డి పాండు రంగారెడ్డి అంగవైకల్యంతో అతను ఎదుర్కొంటున్న సమస్యల గురించి అమ్మఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లుకు గతంలో తెలిపారు. అలానే ఆ వికలాంగునికి అమ్మ ఫౌండేషన్ ద్వారా సహాయం చేయాలని గ్రామస్థులు కోరగా స్పందించిన అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు వారి టీం సభ్యులు సహకారంతో ఉపయోగకర రీతిలో తగిన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అయితే ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు వారి టీం సభ్యులతో కలిసి వికలాంగుడు అయిన రామిరెడ్డి పాండు రంగారెడ్డి స్వగృహానికి వెళ్లి అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ టీం సభ్యుల సహకారంతో సుమారు పదివేల రూపాయలు విలువచేయుగల ట్రై సైకిల్ బహుకరించారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో ఎవరైనా నిరుపేద కుటుంబంలో వికలాంగులు ఉంటే అమ్మ ఫౌండేషన్ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ టీం సభ్యులు పందిళ్ల పుల్లయ్య, రవి, నరసింహులు, రాజయ్య,ఐద్రి గోపాల్ రెడ్డి ,కంకర వెంకటరెడ్డి, కంకర రామశంకర్ రెడ్డి, సాగనబోయిన తిరుపతయ్య,సుగాలి వెంకటేశ్వర్లు, పూల వెంకటేశ్వర్లు, కొర్రా నాగయ్య, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార భరోసా నగదును విడుదల చేయాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : మత్స్యకార భరోసా నగదును ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏపీ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు శుక్రవారం నిజాంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వేట విరామ సమయం ముగిసిన తరుణంలో అప్పుడే ఎన్నికల కోడ్ అమలు ఉండడంతో గత ప్రభుత్వం మత్స్యకార భరోసా నిధులను విడుదల చేయలేదన్నారు.దీంతో మత్స్యకారులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.కూటమి ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థిక ఇబ్బందులను గుర్తించి వెంటనే మత్స్యకార భరోసా నగదును విడుదల చేయాలన్నారు.కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 217ను రద్దు చేయడం శుభపరిణామం అన్నారు.అలాగే మత్స్య సహకార సంఘాలకి ప్రభుత్వం ఇస్తున్న లోన్లను ప్రభుత్వం మళ్ళీ పునరుద్ధరించాలని చెప్పారు. మత్స్యకారులకు 90 శాతం సబ్సిడీపై రుణాలు అందించాలని కోరారు.సముద్రంలో వేట చేసే మత్స్యకారులకు ప్రమాద బీమా రూ.20 లక్షలు ఇవ్వాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి అనుగుణంగా వేట చేసే మత్స్యకారులకు రూ.20 వేలు రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఆయన వెంట ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలాజీ, మత్స్య కార్మిక సంఘం బాపట్ల జిల్లా నాయకులు చింతరాజు ఉన్నారు.

దేవస్థానం వంటశాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరులో వేంచేసియున్న శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవస్థానం వద్ద నిర్మిస్తున్న వంటశాలకు శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శంకుస్థాపన చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రతినిధులు రాయపాటి అరుణ, ఆలా అనిల్‌కుమార్, పెదపూడి విజయకుమార్‌లు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి డైనింగ్ టేబుల్స్ వితరణ

విశాలాంధ్ర-పర్చూరు: స్థానిక ఆశ్రయ వృద్ధాశ్రమానికి రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ రూ.8,500 విలువ కలిగిన నాలుగు డైనింగ్ టేబుల్స్‌ను అందించారు. సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదినంను పురస్కరించుకొని కేట్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు భవనం యజ్ఞసాయిరెడ్డి రోటరీ వారికి ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఆంజనేయులు, సభ్యులు శ్రీనివాసరావు, చంద్రశేఖర్‌రావు, కోట హరిప్రసాద్, మహేష్‌బాబు అభిమానులు ఉన్నారు.

మత్తుకు యువత బానిస కావద్దు

విశాలాంధ్ర - రేపల్లె : యువత మత్తు పదార్థాలను వినియోగించడం వలన సంఘ వ్యతిరేక శక్తులుగా తయారవుతారని రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, సయ్యద్ తాహిర్ అహ్మద్,రాచబత్తుని శ్రీనివాసరావులు అన్నారు.రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ పిలుపుమేరకు ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు రేపల్లె ఆదర్శ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత విద్యలో రాణించి తల్లిదండ్రుల కలలను సహకారం చేసే దిశగా ముందుకు వెళ్లాలని కోరారు.మత్తు పదార్థాలకు బానిసలై జీవితలను నాశనం చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహిద్దీన్, డైరెక్టర్ ఏసుబాబు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరిని కలిసిన అధికారులు

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి మండల తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.రవికుమార్,మహిళా పోలీస్ సిబ్బంది పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఏలూరి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వ కం గా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలంలోని రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎమ్మార్వోకి సూచించారు. టీడీపీ నాయకులు నల్లపునేని రంగయ్య చౌదరి,అధికారులు పాల్గొన్నారు.

సమాజ సేవకు వయస్సు అడ్డు రాదు

ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : సమాజ సేవ చేయాలనుకుంటే వయస్సు అడ్డు కాదని ప్రభుత్వం ఎంత సంక్షేమం అందించిన సమాజ సేవకులు ద్వారా అట్టడుగు వర్గాలకు ఎంతో కొంత సేవ అందుతుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య అన్నారు.శుక్రవారం చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఊర మస్తానావు చారిటబుల్ ట్రస్ట్ రజతోత్సవం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు,హాస్పిటల్‌లో ఉన్న గర్భిణీలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గోరా మస్తాన్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 75 ఏళ్ళ వయసులో కూడా పేద ప్రజలకు సేవ చేస్తున్న నేటి యువతకు ఆదర్శమన్నారు.నా జీవిత ప్రయాణంలో కొన్ని ప్రాంతాలలో కనీసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు ఏమిటో కూడా తెలియని ఎందరో పేదలను చూశానని ప్రభుత్వ పథకాలపై అవగాహన లేని పేదలకు ఊర మస్తాన్‌రావు లాంటి వారి వలన పేదలకు సేవా కార్యక్రమాలు అందుతున్నాయన్నారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని నేను కూడ సేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చానని నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడుపుతానన్నారు. అనంతరం హాస్పటల్‌కి వచ్చిన ప్రజలందరికీ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పారా మెడికల్ కోర్సులతో

విద్యార్థులకు ఉద్యోగ భవిష్యత్తు

విశాలాంధ్ర - రేపల్లె : మెడికల్ రంగంలో ఆసక్తి కలిగిన యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో పట్టణంలో విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను స్థాపించినట్లు ప్రిన్సిపాల్ సాజిద్ భాషా తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులకు పారా మెడికల్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.రెండు సంవత్సరాల కాల పరిమితితో గల పలు రకాల కోర్సులలో అందు బాటులో ఉన్నట్లు తెలిపారు.పారా మెడికల్ కోర్సులలో డిప్లమా,ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్,డిప్లమా ఇన్ మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్, ఫిమేల్ టెక్నీషియన్,డయాలసిస్ టెక్నీషియన్,ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, రేడియాలజీ తదితర మెడికల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఎంఈసి ఏ గ్రూప్ చదివిన వారైనా పారామెడికల్ కోర్సులలో చేరవచ్చునని ఆయన తెలిపారు.కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.తీర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు అడ్మిషన్ల కొరకు 9849151924. నంబరుకు సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శేఖర్,రిజ్వాన, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సై శివకుమార్ బదిలీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం.వి శివకుమార్ బదిలీ అయ్యారు. ఆయనను బాపట్ల జిల్లా ఎస్పీ కార్యాలయంలో వీఆర్‌కు బదిలీ చేశారు.ఆయన స్థానంలో బాపట్ల జిల్లా మేదరమెట్ల పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ఈపురుపాలెం పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

కోస్టల్ మెరైన్ బోటు యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులుగా బొమ్మిడి రామకృష్ణ

విశాలాంధ్ర - నిజాంపట్నం : కోస్టల్ మెరైన్ బోటు యూనియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం కొలువు తీరింది.నూతన అధ్యక్షులుగా టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ,గౌరవ అధ్యక్షులుగా కన్నా మీరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిజాంపట్నం హార్బర్‌లో కోస్టల్ మెరైన్ బోటు యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తూనికె కాటాలను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ్‌తో కలిసి నూతన ప్రెసిడెంట్ బొమ్మిడి రామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బోటు ఓనర్స్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బోటు ఓనర్స్‌కు నూతన బోటు యూనియన్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటూ సహకారం అందిస్తుందని అలాగే గతంలో కంటే భిన్నంగా మరింత రాయితీలు అందించే విధంగా చేస్తానని చెప్పారు.మత్స్యకారుల సంక్షేమానికి,అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను,రాయితీలను మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో అర్హులైన మత్స్యకారులందరికీ పార్టీలకు అతీతంగా అందేలా కృషి చేస్తానని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాయుడు నరసింహమూర్తి,ఖాదర్ బాబు,కన్నా నరసింహారావు,బొమ్మిడి నరసింహారావు, నందీశ్వరరావు,ఇమామ్ ఖాన్,శీలం కోటేశ్వరరావు, శీలం పవన్,దాసరి బిక్షాలు,బోటు ఓనర్స్,జెట్టి మత్స్య వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

చీరాల తహశీల్దారుగా గోపీకృష్ణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలం నూతన మండల రెవెన్యూ అధికారిగా కె.గోపి కృష్ణ బాధ్యతలు స్వీకరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా నెల్లూరు నుండి చీరాల మండలానికి వచ్చారు.ఆయనకు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రెవెన్యూ సేవలను ప్రజలకు అందుబాటులో ఉంటూ అందిస్తానన్నారు

అంబేద్కర్ విగ్రహ శిలాఫలకం ధ్వంసం చేయుట దారుణం

- వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు
- ఘటనపై నిరసన వ్యక్తం చేసిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర - బాపట్ల : వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడ నడిబొడ్డున ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక మహా శిల్ప శిలఫలకాన్ని ధ్వంసం చేయటం చాలా దారుణమని వైసీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. విజయవాడలో జరిగిన ఘటన భారత రాజ్యాంగ నిర్మాతకు జరిగిన అవమానంగా భావిస్తూ బాపట్ల రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న డాక్టర్ భీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బాపట్ల పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు ఆధ్వర్యంలో పాలభిషేకం చేసి, నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం శు క్రవారం రాత్రి అంబేద్కర్ విగ్రహ శిలా ఫలకాన్ని సుత్తులతో, ఇతర పరికరాలతో ధ్వంసం చేశారని తెలిపారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో బాపట్ల మండలం ఎంపీపీ చిన్న పోతుల హరి,బాపట్ల మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు జోగి రాజా, ఆడే చందు, ఇనగలూరి మాల్యాద్రి, దివ్యాంగుల విభాగం జిల్లా నాయకులు చల్లా రామయ్య, మైనార్టీ నాయకులు సయ్యద్ పిర్, బీసీ సెల్ నాయకులు సాయిల మురళి, పులి శ్రీను, నక్కల పవన్ కుమార్, సర్పంచులు బోలిమేరా అనిల్, నన్నం నరసింహారావు, ఎంపీటీసీలు దేవరపల్లి రవి, బ్రహ్మయ్య, సుబ్బారావు,సీనియర్ నాయకులు ఈతేరు శామ్యూల్,తానికొండ ఆనంద్, ఆడే క్యాత్రిన్,నక్కల పవన్ కుమార్, నన్నం నారాయణ,పెరికల రాజు, ధోనిపూడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు చీరాలలో ఘనంగా నిర్వహించారు.సూపర్ స్టార్ కృష్ణ అండ్ మహేష్ బాబు సేవాసమితి అధ్యక్షులు షేక్ అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సుభాషిణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం మహిళా మండలి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆనంతరం గడియార స్తంభం కూడలి వద్ద కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మహేష్ అభిమానులు మాట్లాడుతూ ఎంతోమంది పేద పిల్లల గుండె ఆపరేషన్లకు ఆర్థిక సాయం చేస్తూ మానవత్వం చాటుకుంటున్న మహేష్ బాబు అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ సలాం,బందరు మిఠాయి వేంకటేశ్వర రావు,బొనిగల యోహాను, శ్రీధర్, కాలేషా,శ్రీను,రమేష్,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జొన్న విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని నందిరాజుతోటలో అర్హులైన రైతులకు పచ్చి గడ్డి పెంపకం కోసం మూడు కేజీల జొన్న విత్తనాల కిట్టును బాపట్ల ఎంపీడీవో పర్రె విజయ శేఖర్,రాష్ట్ర కల్లుగీత కార్మిక సంస్థ మాజీ చైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మంజూరు భాష,పశుసంవర్ధక శాఖ సహాయకుడు నరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

బజాజ్ ఫైనాన్స్ గోల్డ్‌లోన్ బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లా ప్రజలకు అందుబాటులో బంగారు ఆభరణాలపై రుణ సదుపాయాలు పొందడానికి బజాజ్ ఫైనాన్స్ సంస్థ గోల్డ్ లోన్ బ్రాంచ్‌ను మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ప్రారంభించారు. పట్ట ణంలోని గడియార స్తంభం సెంటర్‌లో ప్రజల సౌకర్యార్థం బజాజ్ ఫైనాన్స్ సంస్థ ప్రైవేటు గోల్డ్ లోన్ బ్యాంక్ బ్రాంచ్‌ను రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి బ్రాంచ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి అందుబాటులో బజాజ్ ఫిన్ సర్వ్ గోల్డ్ లోన్ బ్రాంచ్ ప్రారంభించటం సంతోషదాయకం అన్నారు.సులభ తరమైన పద్ధతిలో త్వరితగతిన బంగారు ఆభరణాలపై రుణ సదుపాయం అం దించటానికి బజాజ్ ఫిన్ సర్వ్ ఇక నుండి బాపట్లలో అందుబాటులో ఉంటుందన్నారు. పబ్లిక్‌తో సత్సంబంధాలు కలిగి ప్రజలకు త్వరితగతిన సౌకర్యవంతమైన సేవలు అందించే క్రమశిక్షణ గలిగిన సిబ్బందిని బాపట్ల బ్రాంచ్ కొరకై నియమించిన బజాజ్ ఫిన్ సర్వ్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. బంగారు ఆభరణాలపై రుణాలు కావలసిన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బజాజ్ ఫిన్ సర్వ్ ఏరియా మేనేజర్ రామకోటేశ్వరరావు,బాపట్ల బ్రాంచ్ మేనేజర్ కొక్కిలిగడ్డ నాగ లక్ష్మణ, కురుచేటీ వెంకటసుబ్బయ్య,బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి,సీనియర్ మాజీ సైనికులు కే.ఆంజనేయులు,రుక్మదర రావు, డి.వెంకటేశ్వర్లు,సాగిరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి
మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి

విశాలాంధ్ర - చీరాల : ప్రస్తుత వర్షాకాలంలోఅంటువ్యాధులు,సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పారిశుధ్యము,పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని చీరాల మునిసిపల్ కమీషనరు కె.చక్రవర్తి అన్నారు.పుర పరిపాలనశాఖ,ఆంధ్రప్రదేశ్ ఆదేశాలమేరకు చీరాల మునిసిపల్ కమీషనరు కె.చక్రవర్తి ఎన్ఆర్‌పిఎం ఓపెన్ ఎయిర్ ధియేటరులో పారిశుధ్య వర్కర్లకు కన్జర్వెన్సీ,ఆర్టికల్స్,బిన్స్,చీపుర్లు,పారలు,పుష్ కాట్లను అందించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ పారిశుధ్య వర్కర్లకు కన్జర్వెన్సీ ఆర్టికల్స్ అందించడం వలన పారిశుధ్య పనులు మెరుగుపరచుటకు అవకాశము ఉందని,పుష్ కాట్లు,బిన్స్ ద్వారా ఇంటింటి చెత్త సేకరణ చేసేందుకు,చెత్తను తరలించుటకు అవకాశము ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టరు,అసిస్టెంట్ ఇంజనీరు(ఎన్విరాన్మెంట్),శానిటరీ సెక్రటరీలు,శానిటరీ మేస్త్రులు,పారిశుధ్య వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల పురోగతిపై సమావేశం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రభుత్వ పథకాల పురోగతిని గురించి ఢిల్లీ నుంచి ఎన్ఆర్ఎల్ ఎంటీమ్,జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై.పిచ్చి రెడ్డి ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు.డిఆర్డిఏలో లైన్ డిపార్టుమెంట్‌ల జిల్లా పరిషత్,హెల్త్ డిపార్ట్మెంట్,సోషల్ వెల్ఫేర్,ఐసిడిఎస్‌లలో ఉన్న అన్ని కాంపోనెంట్ల డిపిఎంలతో అమలు జరుగుతున్న ప్రగతిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సంయు క్తంగా పలు అంశాలపై పరిశీలన చేశారు.జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ పథకాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సెర్ఫ్ అడిషనల్ డైరెక్టర్ ఎన్.సత్యభామ,ఎన్ఆర్ఎల్ఎంటీం మెంబర్లు మౌజ్జ అన్సారి,ఎండి కఫిల్ ఖాన్,సమ్యక్ లోహకరే తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

విశాలాంధ్ర - నిజాంపట్నం : గిరిజనుల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని గిరిజన ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హక్కుల పోరాట సమితి కన్వీనర్ ఊసవరపు వెంకటేశ్వర్లు ప్రభుత్వాలను కోరారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను శుక్రవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఏకలవ్యుడి చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గిరిజనులను జిల్లా కలెక్టర్ దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఊసవరపు వెంకటేశ్వర్లు గిరిజనుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించిన జిల్లా కలెక్టర్ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని ఊసవరపు వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంధులు నాగలక్ష్మి అడ్వకేట్ చందోలు నాగలక్ష్మి,బొడ్డు బసవ కోటేశ్వరావు,ఊసవరపు సత్యనారాయణ,బొడ్డు వెంకటేశ్వర్లు,పద్మ,కట్టా సీతమ్మ,కోనేటి శ్రీను,కోనేటి లక్ష్మి,దేవరకొండ తిరుపతమ్మ,అడవులదీవి లక్ష్మి పాల్గొన్నారు.

మత్తుకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలో రోడ్డుపై కాగితాలు,ప్లాస్టిక్ సామాన్లు,పనికిరాని ప్లాస్టిక్ బాటిల్స్ తదితరాలను ఏరుకుంటున్న చిన్నారులు యానాదుల కుటుంబాలలోని మైనర్ బాలురు వాళ్ళ యొక్క సుఖం కోసం సైకిల్‌కి పంచర్ వేసే క్రీముని (పంచర్ సొల్యూషన్),అక్షరాలు పోగొట్టే వైట్నర్,గుడ్డలో వేసుకొని గాలి పీల్చడం వల్ల ఊపిరితిత్తులకు వారికి హాయిగా అనిపించిన తరువాత హానికరమై మత్తు పదార్థాలకు బానిసలై విచక్షణారహితంగా ప్రవర్తిస్తూ అదుపు అడ్డు లేకుండా మాట్లాడటం,పట్టణ ప్రజానీకానికి చాలా ఇబ్బందికరంగా ప్రవర్తిస్తున్నారు.ఎక్కడైతే ఇద్దరు ముగ్గురు ఉంటారో వారి వద్దకు వెళ్లి భిక్షాటనం చేస్తున్నారు.లేదంటే వారిని ఇష్టమొచ్చినట్లు తిడుతూ పరార్ అవుతున్నారుదీనిపై పోలీసు వారు తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పేరలి మల్లెలవారిపాలెంలో మహేష్ బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పేరలి మల్లెలవారిపాలెం గ్రామంలో సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలను కాగిత రాకేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలోనే ఒకవైపు హీరోగా మరోవైపు సమాజసేవకుడిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూనారన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాగిత కన్నయ్య,నాగరాజు,స్టాలిన్,ప్రమోద్, జపాన్య,వినీత్,పృధ్వీరాజ్, పవన్,ప్రేమ్ కుమార్,అఖిల్,మహేష్ బాబు యూత్ పాల్గొన్నారు.

ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : సినీ హీరో సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు టౌన్ వైడ్ మహేష్ బాబు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ థియేటర్ వద్ద మహేష్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంచారు. అనంతరం చీరాల ఏరియా వైద్యశాలలో సూపరెన్టెంట్ సుభాషిని చేతుల మీదుగా పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సూపరెన్టెంట్ సుభాషిని మాట్లాడుతూ...మహేష్ బాబు అభిమానులు చీరాల వైద్యశాలలో ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చాలామంది చిన్నారులకు గుండె ఆపరేషన్ చేసి సూపర్ స్టార్ మహేష్ బాబు మంచి పేరును సొంతం చేసుకున్నారన్నారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ ఘట్టమనేని వారసుడు ప్రిన్స్ మహేష్ బాబు సినిమాలు ద్వారా వచ్చిన ఆదాయంతో చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్ చేపించి తమ గొప్ప మనసును చాటుకుంటున్నారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సినిమాలు తీసి అభిమానులలో నూతన ఉత్తేజాన్ని నింపాలని కోరారు ఈ కార్యక్రమంలో సలాం,యోహాను, శ్రీధర్,ఆలీ,కాలేషా,ప్రసాద్ పాల్గొన్నారు.

జనసేన పార్టీకి ఆలా శ్రీధర్ రాజీనామా

విశాలాంధ్ర - చీరాల : చీరాల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కమిటీ సభ్యులు ఆలా శ్రీధర్ జనసేన పార్టీని వీడుతున్నట్లు తెలియ చేసారు. వ్యకగత కారణాలుగా కొనసా గాలేకపోతున్నానని తెలిపారు. ప్రస్తుత రాజకీయాలు అవకాశవాదా రాజకీయాలుగా మారాయని తెలియజేశారు. జనసేన పార్టీలో సభ్యత్వం కూడా తొలగించమని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి ఒక లేఖ రూపంలో అందచేస్తానని తెలిపారు.

కార్పొరేట్ కంపెనీలను బహిష్కరించండి

ఒంగోలులో సంయుక్తాన్ని మోర్చా కార్మిక సంఘాల ధర్నా

విశాలాంధ్ర- ఒంగోలు: బడా కార్పొరేట్ కంపెనీలను బహిష్కరించాలని, వారి దోపిడీని అరికట్టాలని జీవి కొండారెడ్డి సిద్దిపేట వెంకటేశ్వర్లు, కొత్తకోట వెంకటేశ్వర్లు, లలిత కుమారి రైతాంగాన్నికి పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఒంగోలులో ప్రకాశం భవనం ఎదుట జరిగిన ధర్నలో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎస్కేయం పిలుపులో భాగంగానే ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ కంపెనీలకు రాయితీల్ని, రుణాలను మంజూరు చేసిందని, విమర్శించారు. వ్యవసాయ రంగంలో రైతులకు అనుకూలమైన రుణ విమోచన చట్టం, విత్తన చట్టం, స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయమంటే కనీసం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తులని పది రెట్లు ఎక్కువగా అమ్ముతున్న బడా కార్పొరేట్ కంపెనీలకి అనేక రాయితీల్ని, రుణాల్ని ప్రజాధనాన్ని ఉదార స్వభావంతో అందిస్తున్నారని మండిపడ్డారు. రైతుల్ని బడా కంపెనీలు దోపిడీ చేసి వారి రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమానికి సి టి యు జిల్లా నాయకులు జీవి వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ నాయకులు పివిఆర్ చౌదరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కంకణాల ఆంజనేయులు, ఆర్ వెంకట్రావు, సి.యర్ సాగర్, ఎమ్మెస్ సాయి, పెండ్యాల హనుమంతరావు, ఎన్ నాగరాజు, యు ప్రకాష్ రావు, ధనలక్ష్మి, బి పద్మ తదితరులు పాల్గొన్నారు.

విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వహిస్తే ఉపేక్షించం

ఎస్పీ తుషార్‌డూడీ

విశాలాంధ్ర - బాపట్ల : గస్తీ విధులు నిర్వహించే పోలీసులు అనుమానితులను క్షుణ్ణంగా విచారించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశించారు. రాత్రివేళలలో బైక్‌లపై షికారులు చేస్తున్న యువకులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులను క్షుణ్ణంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి, మద్యం ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతనేరస్థులు, చెడునడత కలిగిన వ్యక్తులను విచారిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడానికి గస్తీ విధులు ముమ్మరం చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది గస్తీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పాత నేరస్థులు, చెడునడత కలిగిన వ్యక్తులను తనిఖీ చెయ్యాలన్నారు. అనుమానిత వ్యక్తులను క్షుణ్ణంగా విచారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.ఐలు, సిఐలు గస్తీ విధులను ఎప్ప టికప్పుడు పర్యవేక్షించుకోవాలన్నారు. అత్యవసర సమయంలో మినహా వివిధ కారణాలతో అర్ధ రాత్రుళ్లు బయటకు వచ్చేవారు తప్పనిసరిగా వారి యొక్క వ్యక్తిగత గుర్తింపు కార్డు ఏదైన వెంట తెచ్చుకోవాలన్నారు. గుర్తింపు కార్డు లేనివారిని అనుమానితులుగా పరిగణించి విచారించవలసి ఉంటుందన్నారు. గస్తీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ప్రశ్నించి నప్పుడు వారికి సహకరించా లన్నారు. నేరాలను నియంత్రించడానికి పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు.

హెచ్ఐవి బాధితుల పట్ల వివక్షత తగదు

ఇమ్యునైజేషన్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - బాపట్ల : హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని వారి పట్ల వివక్షత చూపించకూడదని హెచ్ఐవి ఎయిడ్స్‌కి గురి కాకుండా ప్రజలకు విద్యార్థులకు అవగాహన కలిగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బాపట్ల జిల్లా ఇమ్యునైజేషన్ జిల్లా అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. యూత్ ఫెస్ట్ 2024-2025లో భాగంగా శుక్రవారం 5కె రెడ్ రిబ్బన్ రన్ (మారథాన్) నిర్వహించారు. అబ్బాయిలు విభాగంలో మొదటి బహుమతి డీఎస్ఎం సుబ్బరాజు(ఎన్‌టీఆర్ కాలేజ్‌ఆఫ్ ఫుడ్ సైన్స్) రెండవ బహుమతి ఎ.కోటేశ్వరావు(ఎస్ఎబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్) సాధించారన్నారు.అలాగే అమ్మాయిలు విభాగంలో ఎన్.రమ్యజ్యా(యాడ్ కాలేజ్ ఆఫ్ చీరాల) రెండవ బహుమతి వి.చెన్నలీల యాడ్ కాలేజ్ ఆఫ్ చీరాల) పొందారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ సోకిన వాటిలో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం ఉందని చాలా బాధాకరమని నియంత్రించుటలో అందరు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కళాశాలలో స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సంస్థలు సమన్వ యంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారి వ్యాధి గురుకాకుండా చూడాలని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లాలోని ఇంటర్నేషనల్ అథ్లెటిక్ షేక్ నజీర్ ఐసిటిసి కౌన్సిలర్ స్వాములు, ల్యాబ్టెక్నీషియన్ వీరాంజనేయులు, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మేదరమెట్ల టిబి బివి సాగర్ చీరాల మహిళా మండలి టిబి ప్రోగ్రాం మేనేజర్ ఏ శ్రీనివాసరెడ్డి బాపట్ల టీబి ఎన్టిబి ప్రోగ్రాం మేనేజర్ వెంకట్రావు పాల్గొన్నారు.

మేజర్ పంచాయతీల్లో అవినీతి జరిగితే సహించం

విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏ కుమార్

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మేజర్ పంచాయతీలో అవినీతి జరిగినట్లయితే ఎవరికైనా తప్పకుండా చర్యలు ఉంటాయని విచారణ అధికారి విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏ.కుమార్ తెలిపారు. శుక్రవారం సింగరాయకొండలోని ఎంపీడీవో కార్యాలయంలో సింగరాయకొండ పంచాయతీలో జరిగిన అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టారు. గతంలో పని చేసిన పంచాయతీ అధికారులు రామ్మోహన్ శరత్ బాబు ఆరోపణ చేసిన ఫిర్యాదులను సర్పంచ్ తాటిపర్తి వనజను కూడా విచారించారు. ఈ విచారణలో ఒంగోలు డివిపిఓ పద్మ అనారోగ్య కారణంగా హాజరు కాలేదని అందరి దగ్గర విచారించి అవినీతి జరిగి ఉంటే చర్యలు తప్పవని తెలిపారు. సింగరాయకొండ లోని పంచాయతీలో సుమారు 46 లక్షల రూపాయల నిధులు అవినీతి జరిగిందని జనసేన సభ్యులు ఫిర్యాదు చేశారని దానిపై విచారణ జరుగుతుందని తుది తీర్పు కలెక్టర్ వద్దకు చేరుస్తామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా సింగరాయకొండ పంచాయతీలో అవినీతి జరిగిందని అప్పటి పంచాయతీ అధికారులు జనసేన సభ్యులు ఫిర్యాదు చేశారు అయితే కనిగిరి డివిపిఓ శోభన్ బాబు రెండు మార్లు విచారించి ఎటువంటి అవినీతి జరగలేదని ఉన్నత అధికారులకు నివేదిక తెలియజేశారు. అయినా 15వ వార్షిక పంచాయతీ నిధులను సొంత నిధులుగా వాడుకున్నారని తిరిగి ఫిర్యాదు ఇవ్వడంతో కలెక్టర్ ఆదేశాలతో విజిలెన్స్ ఎంక్వయిరీ నిర్వహిస్తున్నారు. ఈ విచారణ గత నెల రోజుల నుండి పలుమార్లు జరిగింది. కానీ విచారణకు గతంలో పనిచేసిన అధికారులు పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వకపోవడం కొంతమంది హాజరు కాకపోవడంపై సర్వత్రా చర్చ నియాంశంగా మారుతుంది. సింగరాయకొండ పంచాయతీలో గత 15 సంవత్సరాల నుండి అవినీతి జరుగుతుందని ప్రభుత్వ అధికారుల పరిపాలనలో ఈ పంచాయతీలో నిధులు భారీ స్థాయిలో దుర్వినియోగం అయ్యాయని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ అధికారులపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకే పంచాయితీలో కొన్ని రికార్డులు మాయం చేశారని పూర్తిస్థాయి విచారణ జరగాలని సమర్థవంతమైన పంచాయతీ అధికారిని నియమించాలని తాటిపర్తి వనజ కలెక్టర్ వద్దకు వెళ్లి తమ వినతి పత్రం ఎన్నో మార్లు అందజేశారు. జేఈ శ్రీహరి వివోఆర్‌డి అంజలీదేవి కనిగిరి డివిపిఓ శోభన్ బాబు పంచాయతీ గుమస్తా శైలజ సర్పంచ్ తాటిపర్తి వనజ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ బాబును కలిసిన పచ్చవ చిన్న పేరయ్య

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు పచ్చవ చిన్న పేరయ్య తన కుమార్తెతో కలిసి శుక్రవారం మంత్రి నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమార్తె లావణ్య ఐసిడిఎస్ సిడిపిఓగా విధులు నిర్వహిస్తున్నది. తన కుమార్తె లావణ్య బదిలీ విషయం నారా లోకేష్ బాబుకు పేరయ్య వివరించినట్లు సమాచారం.

ఎస్ఎన్‌పాడు తహశీల్దార్‌గా ఆదిలక్ష్మి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు నూతన తహసిల్దారుగా వేమూరి ఆదిలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్చార్జి తహసిల్దార్ ఎస్ శ్రీనివాసరావు నుండి ఆదిలక్ష్మి బాధ్యతలు తీసుకున్నారు. తహసిల్దార్ ఆదిలక్ష్మి తాడేపల్లిలోని సెక్రటేరియట్ నందు గల బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నందు సెక్షన్ ఆఫీసర్‌గా పని చేస్తూ ప్రమోషన్‌పై సంతనూతలపాడు తహసిల్దార్ గా బదిలీ అయ్యారు .ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది వీఆర్వోలు నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు తీసుకున్న వేమూరి ఆదిలక్ష్మికి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు.

ఘనంగా పువ్వాడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను శుక్రవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పూలదండలతో మంచేత్తి సెలవులతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సాయంత్రం స్థానిక శేషమహల్ థియేటర్లో ఏర్పాటుచేసిన కేక ను పువ్వాడి కట్ చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, రాష్ట్ర టీడీపి వివిధ ప్రతిభావంతుల కార్యదర్శి ప్రభాకర్ చౌదరి, పందిటీ హరీష్, యారవ ప్రసాద్ రెడ్డి, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూర్), ఇరి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి రమణయ్య, నర్సింగ్ సాంబయ్య, పిడుగు శ్రీనివాసులు, నీరుకట్టు నాయబ్ రసూల్, నీరుకట్టు హరిప్రసాద్, నోసం నాగేంద్ర చారి, మోబిన మౌలాలి, పత్తు మస్తాను, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్పెల్ బి పోటీలు

విశాలాంధ్ర - చీరాల : విద్యార్థులలో జ్ఞాపక శక్తి పెరగడానికి స్పెల్ బి పోటీలు దోహదం చేస్తాయని సైన్సు ఉపాధ్యాయులు వంక ప్రభాకర్ రావు అన్నారు. శుక్రవారం కస్తూరిబాగాంధీ మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్‌లో శుక్రవారం ఎనిమిదవ తరగతి విద్యార్థులకు సైన్స్ సబ్జెక్టులో స్పెల్ బి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు పరీక్షలు నిర్వహిస్తే జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. స్పెల్ బి పోటీల్లో ప్రథమ స్థానంలో పెండెం దివ్యసాయి, ద్వితీయ స్థానంలో పృథ్వి జ్యోతి శ్రీ, తృతీయ స్థానంలో గద్దం అనూహ్య నిలువగా పోటీల విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు దేశభక్తిని పెంపొందించుకోవాలి

తహసీల్దార్ సీహెచ్ పద్మావతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : దేశ ప్రజలందరూ దేశం పట్ల భక్తి భావం కలిగి ఉండాలని తహసీల్దార్ సీహెచ్ పద్మావతి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చెరుకుపల్లి గుళ్ళపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ సమగ్రతను సమైక్యతను కాపాడుకునేందుకు ప్రతి పౌరులు చిన్ననాటి నుండే దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. 77 సంవత్సరాల అఖండ భారతదేశాన్ని 140 కోట్ల ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్నప్పుడే సమైక్యత వెల్లివిరుస్తుందన్నారు. దీనికి గాను రాబోయే స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలన్నారు. విద్యార్థులు జాతీయ జెండాలు చేతబట్టి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. మండల విద్యాశాఖ అధికారి నవీన్ కుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల : యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని దేశ భవిష్యత్తు యువతరంపైనే ఆధారపడి ఉందని అదనపు జూనియర్ సివిల్ జడ్జి నిషాద్ నాజ్ అన్నారు. మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాల వాడకంపై మండల లీగల్‌సెల్ అథారిటీ ఆధ్వర్యంలో విఆర్ఎస్ వైఆర్ఎన్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయికీ యువత బానిసలు అవుతున్నారని, నేటి యువత రేపటి భావితరాల పౌరులనీ మదక ద్రవ్యాల జోలికి వెళ్ళకుండా ఆరోగ్యాన్ని కాపాడుకొని కుటుంబం రోడ్డు నా పడకుండా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రమేష్ బాబు, న్యాయవాదులు ఏ.రామకృష్ణ, మహిళా న్యాయవాది జికే ఈశ్వరి, టూ టౌన్ ఎస్ఐ ఏ. వెంకటేశ్వర్లు, వి ఆర్ఎస్ విద్యాసంస్థల సీఈవో రామకృష్ణ, విఆర్ఎస్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ రవికుమార్‌లు పాల్గొన్నారు.

రెవెన్యూ ప్రజా దర్బార్‌కు శ్రీకారం

- 21న రెవెన్యూ సమస్యలపై వినతుల స్వీకరణ
- హాజరుకానున్న రెవెన్యూ అధికారులు
- సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక ప్రణాళిక

విశాలాంధ్ర - పర్చూరు : రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రెవెన్యూ ప్రజా దర్బార్‌కు శ్రీకారం చుట్టనున్నారు. ఈనెల 21వ తేదీన పర్చూరు వ్యవసాయ మార్కెట్ వేదికగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మీ దర్బార్ కొనసాగనుంది. ఎమ్మెల్యే సారథ్యంలో జరగనున్న రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహించనున్న రెవెన్యూ ప్రజా దర్బారుకు రెవిన్యూ డివిజనల్ అధికారి, నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన తాహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, వీఆర్వోలు, ఇతర సిబ్బంది పాల్గొననున్నారు.

సమస్యలకు పరిష్కారం చూపేలా అధికారుల సమక్షంలో : రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించేలా డివిజనల్, మండల రెవెన్యూ అధికారులతో రెవెన్యూ దర్బార్ కొనసా గనుంది. భూమి హద్దులు, ఆన్‌లైన్ సమస్యలు, ఆన్లైన్లో తప్పులు తడగా ఉన్న భూములు వివరాల సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. అన్నదాతల వినతులపై స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ దర్బారు ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో నెలకొన్న అనేక అపరిష్కృత రెవెన్యూ సమస్యలను తక్షణమే అక్కడికక్కడే ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పరిష్కరించేలా ఈ కార్యక్రమానికి ప్రణాళిక రచించారు. నియోజకవర్గంలోని పర్చూరు, మార్టూరు, యద్దనపూడి, కారంచేడు, ఇంకొల్లు, చిన్నగంజాం మండలాల తహసీల్దార్లకు చెందిన తహసీల్దార్లను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి సమస్యల పరిష్కారం అయ్యేలా ప్రత్యేక ప్రణాళికలు చేశారు. మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను మండలాలవారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వినతులు స్వీకరించి సమస్య పరిష్కారానికి చొరవ చూపేలా ఆదేశాలు జారీ చేయనున్నారు. మండల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను రెవిన్యూ డివిజనల్ అధికారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నారు.

తిష్ట వేసిన రెవెన్యూ సమస్యలకు మోక్షం : గత అనేక ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలకు పరిష్కారమే ధ్యేయంగా వినూత్న రీతిలో ఎమ్మెల్యే రెవెన్యూ దర్బారును నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశారు.

గత ప్రభుత్వంలో రైతాంగంపలు రెవెన్యూ సమస్యలతో సతమతమ య్యారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత అనేక సంచలనాత్మక నిర్ణ యాలను తీసుకుంది. రైతులకు ఎలాంటి ప్రయోజనం లేని అనేక విధానాలను, ప్రజల ఆస్తులను కొల్లగొట్టేలా అనేక చట్టాలకు గత వైసిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రధానంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేసేందుకు పూను కుంది. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసింది. పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మతో రూపొందించింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంచంద్రబాబు రాజముద్రతో రైతాంగానికి పాస్ పుస్తకాలు అందజేస్తామని ప్రక టించారు.

పర్చూరు నియోజకవర్గంలో ఎనిమిది దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని 5 వేల ఎకరాల ఇనాం, ఎస్టేట్ భూముల సమస్యను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపారు. రైతు బాంధవుడిగా, అన్నదాతల ఆప్తుడిగా ఎమ్మెల్యే ఏలూరి రైతాంగానికి అండగా నిలుస్తున్నారు. రైతన్నల భూ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి చొరవ చూపనున్నారు.

అంబేద్కర్ విగ్రహంపై విధ్వంసానికి పాల్పడిన

దోషులను కఠినంగా శిక్షించాలి

జైభీమ్‌రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహముపై విధ్వంసానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ ఈ సంఘటనకి కారకులను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే సిఐడి విచారణకు ఆదేశించి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని ప్రాంతమైన విజయవాడ నడిబొడ్డు ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, మ్యూజియం ప్రాంతంలోనికి ప్రవేశించి విగ్రహ నిర్మాణంలో భాగమైన దిమ్మపై నిర్మించిన శిలా ఫలకాలపై ఉన్న పేర్లను తొలగించే ప్రయత్నం చేస్తూ విధ్వంసానికి పాల్పడి దోషులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. పర్రె కోటయ్య మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ఏ రాజకీయ పార్టీకి, ఏ వ్యక్తికి, ప్రభుత్వానికి, అంటగట్టలేమని ఈ దేశంలో ఏ వర్గానికి ప్రాంతానికి మతానికి ఘర్షణ వచ్చినప్పటికీ యావత్ భారతదేశం రాజ్యాంగం వైపు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన వైపు చూస్తున్నదన్నారు. మహనీయుని విగ్రహంపై దాడి చేయడం అంటే రాజ్యాంగంపైన రాజ్యాంగ వ్యవస్థలపైన దాడి చేయడం కిందికే వస్తుందన్నారు. విద్రోహ శక్తులపై దేశ ద్రోహం కింద కేసులు నమోదు చేయాలన్నారు.

ఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు ఖండిస్తూ ప్రకటన చేయాలని, లేకుంటే జై భీమ్ రావ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ సారథ్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ అధ్యక్షులు పులిపాటి హెబేలు, పార్టీ నాయకులు కొచ్చర్ల వినయ రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండలంలోని వింజనంపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోలేరమ్మ దేవస్థానం ప్రతిష్ఠ మహోత్సవానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని టిడిపి నాయకులతో సమావేశమై గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వజ్జా సుబ్బరామయ్య, సాధినేని సుదీర్, సాదినేని రంగారావు, వజ్జా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున కుటుంబాన్ని ఆదుకుంటాం

ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం పోతవరం గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు నాగార్జున కుటుంబాన్ని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బుచేపల్లి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. కుమ్మేత అంజిరెడ్డి, కోరే సుబ్బారావు, తిరుమల కోడలు పాల్గొన్నారు.